దేశభక్తి చాటేలా.. మది మురిసేలా..

● నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా స్వాతంత్య్ర దిన వేడుకలు
● వాడవాడలా రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

మంగళగిరి టౌన్ : స్వాతంత్ర్య దినోత్సవం నాడు పగలే మువ్వన్నెల వెన్నెల కాసింది. ఊరూరా ఎగిరిన త్రివర్ణ పతకాలతో మూడు రంగుల హరివిల్లు విరబూసింది. మంగళగిరి నియోజకవర్గంలో జరిగిన వేడుకల్లో విద్యార్థులు పలు ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేటు, పాఠశాలలు, కళాశాలలు, పట్టణ పరిధిలోని పోలీస్‌స్టేషన్లలో 79వ స్వాతంత్ర్య దిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు.

■ మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ కార్యాలయంలో కమిషనర్ అలీమ్‌బాషా జాతీయ జెండాను ఎగురవేశారు. వివిధ విభాగాల్లో ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు ప్రశంసాపత్రాలను అందజేశారు. అడిషనల్ కమిషనర్ శకుంతల, అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాసరావు, డిప్యూటీ సిటీ ప్లానర్ అశోక్‌బాబు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

■ నగర పరిధిలోని రాష్ట్ర బీసీ సంఘం కార్యాలయంలో సంఘం అధ్యక్షులు కేశన శంకరరావు గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి, జాతీయ జెండాను ఆవిష్కరించారు. నగర పరిధిలోని ఎస్సీ, ఎస్టీ రైట్స్ అండ్ యాక్ట్, డాక్టర్ అంబేడ్కర్ ఆర్మీ ట్రస్ట్ రాష్ట్ర కార్యాలయంలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

■ నగర పరిధిలోని కాంగ్రెస్, బీజేపీ, జనసేన, టీడీపీ, కార్యాలయాల్లో నాయకులు గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మంగళగిరి ప్రభుత్వ వైద్యశాలలో సూపరింటెండెంట్ డాక్టర్ స్నేహరాజ్ జాతీయ జెండాను ఎగురవేసి జెండా వందనం చేశారు. సిబ్బందికి, రోగులకు చాక్లెట్లు పంపిణీ చేశారు. శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి ఎస్.ఆరోగ్యం, రిటైర్డ్ హెచ్ఎం జగజ్జీవనరావు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

■ నగర పరిధిలోని ఏపీఎస్పీ 6వ బెటాలియన్‌లో కమాండెంట్ కె.నగేష్‌బాబు గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, జాతీయ జెండాను ఎగురవేశారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ దినేష్ రాఘవేంద్ర గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి జాతీయ జెండాను ఎగురవేశారు. డిప్యూటీ తహసీల్దార్, ఆర్ఐలు, వీఆర్వోలు, సిబ్బంది పాల్గొన్నారు.



జెండా వందనం చేస్తున్న ఎంటీఎంసీ కమిషనర్ అలీమ్‌బాషా

దుగ్గిరాలలో...

దుగ్గిరాల: మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో శుక్రవారం ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు నిర్వహించారు. దేశం కోసం ఎందరో మహానుభావులు జీవితాలు త్యాగం చేసి, అమరులయ్యారని, దేశ ప్రతిష్టను ప్రజలందరూ నిలబెట్టాలని, అంకిత భావంతో నేటి యువత బాధ్యతాయుతంగా మెలగాలని పలువురు నేతలు వ్యాఖ్యానించారు.

■ ఎంపీడీవో కార్యాలయంలో ఎ.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఎంపీపీ షేక్ జబీన్ జెండా ఆవిష్కరణ చేసి, గాంధీ, అంబేడ్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఎంపీపీ జబీన్ అందరికి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పి.సాయి చైతన్య, ఎం.రాము, గ్రామ సర్పంచ్ బాణావత్ ఖుషీనాయక్, వి.కృష్ణ ప్రసాద్, కె.శ్రీఅనిత, దేవరపల్లి చంటి, ఉన్నం వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

■ తహసీల్దారు ఐ.సునీత ఆధ్వర్యంలో గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. జెండా ఆవిష్కరణ చేశారు. డిప్యూటీ తహసీల్దారు కనకదుర్గ, వీఆర్వోలు, వీఆర్ఏలు పాల్గొన్నారు. యార్డు సెక్రటరీ జె.వి.సుబ్బారావు ఆధ్వర్యంలో యార్డు చైర్మన్ ఉన్నం ఝాన్సీరాణి జెండా ఆవిష్కరించారు. డైరెక్టర్లు జోగేంద్ర, కార్మికులు, రైతులు, యార్డు సిబ్బంది పాల్గొన్నారు. పంచాయితీ కార్యదర్శి వివేకానంద ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు గూడూరు వెంకట్రావు జెండా ఆవిష్కరణ చేశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్.శోభాదేవి ఆధ్వర్యంలో విద్యార్థినులు జాతీయ గీతాలకు నృత్యం, కోలాటాలు చేశారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

■ తుమ్మపూడి మార్తా నర్సింగ్ కళాశాలలో స్వాతంత్ర వేడుకలు విద్యా సంస్థల చైర్మన్ యనమల ఈశ్వర్ ఆధ్వర్యంలో నెం.1 న్యూస్ చానల్ సీఎండీ మంచాల సాయి సుధాకర్ జాతీయ పతాకం ఆవిష్కరించి, మాట్లాడారు. ప్రిన్సిపాల్ పి.ఆదిలక్ష్మి, టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్, విద్యార్థులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో...

ఎందరో మహానుభావుల త్యాగఫలమే స్వాతంత్ర్య అని దుగ్గిరాల జెడ్పీటీసీ సభ్యురాలు దాసరి అరుణ అన్నారు. దుగ్గిరాల వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో శుక్రవారం స్వాతంత్ర్య దిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షుడు తాడిబోయిన శివ గోపయ్య ఆధ్వర్యంలో డి.అరుణ జాతీయ పతాకం ఆవిష్కరించి, మాట్లాడారు. కార్యక్రమంలో మండల మహిళా అధ్యక్షురాలు పి.సంసోనమ్మ, నూతక్కి రజని, నాగేశ్వరరావు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

తాడేపల్లి మండలంలో...

తాడేపల్లిరూరల్: తాడేపల్లి పట్టణ, రూరల్ పరిధిలోని పలు ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శుక్రవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు.



రాష్ట్ర బీసీ కార్యాలయంలో జెండావందనం చేస్తున్న బీసీ సంఘం నేతలు



జెండా వందనం చేస్తున్న ప్రభుత్వ వైద్యశాల సూపరింటెండెంట్ స్నేహరాజ్

వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో...

వైఎస్సార్‌సీపీ తాడేపల్లి పట్టణ అధ్యక్షుడు బుర్రముక్కు వేణుగోపాల సోమిరెడ్డి పలు చోట్ల స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శుక్రవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. పట్టణ పరిధిలోని దొంతిరెడ్డి అంజిరెడ్డి భవనం వద్ద జాతీయ జెండాను ఎగురవేసి గాంధీ చిత్రపటానికి, దొంతిరెడ్డి అంజిరెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పట్టణ ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షుడు జీలగ గాలయ్య, ఎలీషా, తాడేపల్లి పట్టణ మహిళా అధ్యక్షురాలు దర్శి విజయశ్రీ, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, పట్టణ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కుంచనపల్లిలో...

వైఎస్సార్‌సీపీ తాడేపల్లి రూరల్ అధ్యక్షుడు అమరా నాగయ్య ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కుంచనపల్లి పార్టీ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించి, గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కేక్‌లు పంపిణీ చేశారు. గ్రామంలో నాలుగురోడ్ల కూడలిలో గాంధీ, వీఎం రంగా విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సీనియర్ నాయకులు సాంబిరెడ్డి, గడ్డం తాతయ్య, వెంకటరెడ్డి, విజయేంద్రరావు, శివనాగేశ్వరరావు, డేవిడ్, రాంబాబు, రవితేజ, సాంబిరెడ్డి, వెంకటేష్, ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ వైఎస్సార్ కేవీఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో...

పట్టణ పరిధిలోని కళ్ళం అంజిరెడ్డి ఉన్నత పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా డాక్టర్ వైఎస్సార్, కేవీఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం విద్యార్థులకు ప్రోత్సాహక నగదును బహూకరించారు. వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు, ట్రస్ట్ అధ్యక్షులు కళ్ళం రాజశేఖరరెడ్డి ప్రతి తరగతిలో ఫస్ట్, సెకండ్ ర్యాంకుల్లో నిలిచిన 20 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.2 వేలు అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు తాతిరెడ్డి మాట్లాడారు. పేరెంట్స్ కమిటీ చైర్మన్ కుమార్, గాంధీ, బుజ్జి, రుక్మాంగరెడ్డి, వెంకటరామిరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

+ పట్టణ పరిధిలోని సీతానగరం విజయకీలాద్రి దివ్య క్షేత్రంపై జీయర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ నిర్వాహకులు పురాణం వెంకటాచార్యులు జాతీయ జెండాను ఎగురవేశారు. విజయకీలాద్రి ఆలయ అర్చకులు, వేద గురువులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



తాడేపల్లిలో స్వాతంత్ర్య వేడుకల్లో వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు వేణుగోపాల సోమిరెడ్డి



విద్యార్థులకు ప్రోత్సాహక నగదు అందజేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు కళ్ళం రాజశేఖరరెడ్డి



స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో వేద విద్యార్థులు



దుగ్గిరాల మండల పరిషత్ కార్యాలయంలో...



దుగ్గిరాల తహసీల్దారు కార్యాలయంలో...



దుగ్గిరాల జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో...

వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ కార్యాలయంలో...

మంగళగిరి టౌన్: ఎందరో మహానుభావులు, త్యాగధనులు తమ ప్రాణాలను అర్పించిన ఫలితమే స్వాతంత్ర్యమని ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, వైఎస్సార్‌సీపీ మంగళగిరి నియోజకవర్గ సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి అన్నారు. నగర పరిధిలోని ఆత్మకూరు బైపాస్‌లో ఉన్న వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ కార్యాలయంలో 79వ స్వాతంత్ర్య దిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జాతీయ జెండాను ఎమ్మెల్సీ హనుమంతరావు, వేమారెడ్డితో కలసి ఎగురవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మంగళగిరి రూరల్ అధ్యక్షుడు నాలి వెంకటకృష్ణ, పట్టణ అధ్యక్షుడు మునగాల మల్లేశ్వరరావు, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు సీహెచ్ ఫిలోమినా, నియోజకవర్గ యువజన విభాగ అధ్యక్షుడు సయ్యద్ గౌస్ మొహిద్దీన్, నియోజకవర్గ మున్సిపల్ విభాగ అధ్యక్షుడు చిట్టిమళ్ల సుబ్బు, బూత్ కమిటీ అధ్యక్షుడు దర్శి రమేష్‌బాబు, డాక్టర్ విభాగ అధ్యక్షుడు మురళీకృష్ణ, ఎస్టీ విభాగ అధ్యక్షుడు మేడ చైతన్య, జిల్లా యాక్టివిటీ కార్యదర్శి మల్లవరపు సుధారాణి, పట్టణ మహిళా అధ్యక్షురాలు సంకె సునీత, దర్శి విజయశ్రీ, మండల, పట్టణ యువజన విభాగ అధ్యక్షులు కొండమడుగుల గోపిరెడ్డి, మాదాల గోపీకృష్ణ, పట్టణ మైనార్టీ విభాగ అధ్యక్షులు షేక్ మాలక్‌బాబూ, మండల ప్రధాన కార్యదర్శి చిన్నారి యాదవ్, మండల కార్యదర్శి విజయబాబు, రాష్ట్ర ఎస్సీ విభాగ ప్రధాన కార్యదర్శి ముదిగొండ ప్రకాష్, రాష్ట్ర చేనేత విభాగ ప్రధాన కార్యదర్శి గంజి షణ్ముక్, జిల్లా చేనేత విభాగ అధ్యక్షుడు ఊట్లపాల శ్రీనివాసరావు, నియోజకవర్గ బీసీ విభాగ అధ్యక్షుడు తాడిబోయిన సుబ్బారావు, తాడేపల్లి పట్టణ ప్రధాన కార్యదర్శి చిట్టిమల్ల స్నేహ సంధ్య, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



స్వాతంత్ర్య దిన వేడుకల్లో ఎమ్మెల్సీ మురుగుడు, నియోజకవర్గ సమన్వయకర్త డీవీఆర్

క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

మంగళగిరి టౌన్ : మండల పరిధిలో విద్యుత్ లైన్ల మరమ్మతుల దృష్ట్యా శనివారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు మంగళగిరి విద్యుత్ శాఖ డిప్యూటీ ఏఈ జి.సురేష్‌బాబు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిధిలోని చినకాకాని, కాజా, ఆత్మకూరు కాలనీ, ఆత్మకూరు, పెదవడ్లపూడి, కొత్తపాలెం ప్రాంతాల్లో ఉదయం 8 గంటల నుంచి 11 వరకు, నవులూరు గ్రామంలో, టిడ్కో గృహ సముదాయాల్లో ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని, విద్యుత్ వినియోగదారులు సహకరించాలని పేర్కొన్నారు.

ఎయిమ్స్‌లో పండ్లు పంపిణీ



మంగళగిరి టౌన్ : నగర పరిధిలోని ఎయిమ్స్ ఆసుపత్రిలో 79వ స్వాతంత్ర్య దిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఎయిమ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్ అహంథెమ్ శాంతాసింగ్ జాతీయ జెండాను ఎగురవేశారు. జాతీయ గీతంతో వేడుకలను ఘనంగా ప్రారంభించారు. అనంతరం పలువురు స్వాతంత్ర్య దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. సమాజసేవలో నాణ్యమైన ఆరోగ్య సంరక్షణ, వైద్య విద్యను అందించడంలో ఎయిమ్స్ నిబద్ధతను పునరుద్ఘాటించారు. అనంతరం ఇన్‌పేషెంట్లు, వారి సహాయకులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ డాక్టర్ సింగ్, అధ్యాపక సభ్యులు, పరిపాలనా సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఆక్స్‌ఫర్డ్ స్కూల్‌లో...




మంగళగిరి టౌన్: గుంటూరు ఆక్స్‌ఫర్డ్ స్కూల్ మంగళగిరి బ్రాంచిలో శుక్రవారం స్వాతంత్ర్య దిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్కూల్ నిర్వాహకులు జాతీయ జెండాను ఎగురవేసి విద్యార్థులకు స్వీట్లు పంచిపెట్టారు. విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. చిన్నారుల స్వాతంత్ర్య వీరుల వేషధారణలు చూపరులను ఆకర్షించాయి. ముఖ్య అతిథిగా పాల్గొన్న సమత హాస్పిటల్ వైద్యులు డాక్టర్ చంద్రావతి స్వాతంత్ర్య దినోత్సవ సందేశాన్ని అందజేశారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో రీజనల్ ఇన్‌చార్జి అమీనా బేగమ్, ప్రిన్సిపాల్ చైతన్య, చైర్మన్ ఫ్రాన్సిస్ రెడ్డి, వైస్ చైర్మన్ ఆరోన్ రెడ్డి, డైరెక్టర్లు విజయ భాస్కరరెడ్డి, ఆరోగ్య జోసఫ్ రెడ్డి, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి



తాడేపల్లిరూరల్ : కృష్ణానది ఎగువ ప్రాంతంలో వరదల్లో ఇరుక్కున్న ఇసుక పడవను తీసుకువచ్చేందుకు వెళ్లిన ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు అన్నదమ్ములు మృతి చెందడం బాధాకరమని, ఆ కుటుంబాలను వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలని తాడేపల్లి సీపీఐ నాయకులు కంచర్ల కాశయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం కృష్ణానదిలో ఇసుక పడవ తీయడానికి వెళ్లి మృతి చెందిన ప్రసంగి వీర ఉపేంద్ర, ప్రసంగి కోటేశ్వరరావు కుటుంబ సభ్యులను ఆయన పార్టీ నాయకులతో కలసి పరామర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వరద ఉధృతంగా వస్తున్న సమయంలో ఇసుక పడవ యజమాని పడవను ఒడ్డుకు తీసుకురావాలని అన్నదమ్ములను ఆదేశించాడని, ఒరవడి ఎక్కువగా ఉందని చెప్పినా వినలేదని, ప్రమాదవశాత్తూ నీళ్లలో పడిన తమ్ముడిని రక్షించబోయి అన్నయ్య కూడా మృతి చెందాడని అన్నారు. పడవ యజమాని, ప్రభుత్వం ఒక్కొక్కరికి రూ.10 లక్షలు ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. వెంటనే స్పందించకపోతే ఉద్యమాన్ని ఆపమని ఆయన హెచ్చరించారు. సీపీఐ తాడేపల్లి సహాయ కార్యదర్శి తుడిమెల్ల వెంకటయ్య, మత్స్యకారులు సైకం సురేష్ తదితరులు ఉన్నారు.

మద్యం మత్తులో హల్‌చల్



తాడికొండ: మాజీ రౌడీషీటర్‌తో పాటు మరో యువకుడు మద్యం తాగి సచివాలయంలో హల్‌చల్ చేసిన ఘటన బండారుపల్లి గ్రామంలో జరిగింది. దీనిపై పంచాయతీ అధికారులు, సిబ్బంది ఫిర్యాదు చేయడంతో ఘటన వెలుగులోకి వచ్చింది. అధికారుల ఫిర్యాదు మేరకు గ్రామానికి చెందిన మాజీ రౌడీషీటర్ లింగినేని వెంకటకృష్ణ, దండమూడి నవీన్ ఈ నెల 12న మద్యం తాగి పంచాయతీ కార్యాలయంలో మధ్యాహ్నం 12 నుంచి 4 గంటల పాటు వీరంగం సృష్టించారు. చెత్తను తీసుకొచ్చి కార్యాలయం మధ్యలో పోసి బండబూతులు తిడుతూ ఇష్టారీతిగా వ్యవహరించారు. వీరిలో నవీన్ మహిళా ఉద్యోగులు వీడియో తీస్తుండగా వారి ఎదుట లుంగీని తొలగించి ఏం పీక్కుంటారో పీక్కోండి అంటూ దుర్భాషలాడి అసభ్యంగా ప్రవర్తించాడు. సహనం నశించిన కార్యదర్శి రామారావు, ఉద్యోగులు తాడికొండ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. విచారణ అనంతరం పోలీసులు కేసు నమోదు చేయనున్నారు.

తాడికొండ నియోజకవర్గంలో మురిసిన మువ్వన్నెల జెండా

తాడికొండ: స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని వాడవాడలా మువ్వన్నెల జెండా మురిసింది. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థల్లో అధికారులు, ఉద్యోగులు జాతీయ జెండాను ఎగురవేసి, మహనీయుల త్యాగాలను స్మరించుకున్నారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో కె.సమతావాణి, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ మెహర్‌కుమార్, పోలీస్‌స్టేషన్‌లో సీఐ కె.వాసు, ఎంఈవో కార్యాలయంలో ఎంఈవో ఇందిర పలు ప్రభుత్వ పాఠశాలలు, విద్యాలయాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. మోతడక చలపతి ఇంజినీరింగ్ కళాశాలలో చలపతి విద్యా సంస్థల చైర్మన్ వైవీ ఆంజనేయులు జాతీయ జెండాను ఆవిష్కరించి విద్యార్థులకు సందేశం అందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కొల్లా నాగశ్రీనివాసరావు, డీన్స్ డాక్టర్ వీవీ సుబ్బారావు, డాక్టర్ బాల మురళీకృష్ణ పలువురు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వీఐటీ–ఏపీ విశ్వవిద్యాలయంలో...

అమరావతి రాజధానిలోని ప్రతిష్టాత్మక వీఐటీ–ఏపీ వర్సిటీలో శుక్రవారం స్వాతంత్ర్య దిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా డబ్ల్యూఎన్ఎస్ గ్లోబల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్, వైజాగ్–హైదరాబాద్ లొకేషన్ హెడ్ ఆర్.ఎల్.నారాయణ పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన స్వాతంత్ర్య దినోత్సవ సందేశాన్ని ఇచ్చారు. అనంతరం ఇద్దరు ఎన్‌డీఆర్ఎఫ్, నలుగురు ఏపీఎస్ ఆర్డీసీ సిబ్బంది, ముగ్గురు అగ్నిమాపక సిబ్బంది మొత్తం 9 మందిని సత్కరించి జ్ఞాపికలను అందించి ఒక్కొక్కరికి రూ.25,000 చొప్పున నగదు పారితోషికం అందించారు. వీసీ డాక్టర్ ఎస్.వి.కోటా రెడ్డి మాట్లాడుతూ విశ్వవిద్యాలయంలో సామాజిక బాధ్యత ద్వారా చేపడుతున్న వివిధ కార్యక్రమాల గురించి వివరించారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా వివిధ ఆటల పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బందికి బహుమతులు అందచేశారు. ప్రతిభ కనబరిచిన 30 హౌస్ కీపింగ్ సిబ్బందికి, 10 సెక్యూరిటీ సిబ్బందికి ప్రశంసాపత్రాలు అందచేశారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ జగదీష్ చంద్ర ముదిగంటి, స్టూడెంట్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ఎస్కే ఖాదీర్ పాషా, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మేడికొండూరులో...

మేడికొండూరు: మండలంలో స్వాతంత్ర్య దిన వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. డోకిపర్రు గ్రామ సచివాలయం వద్ద జెడ్పీటీసీ కందుల సిద్ధయ్య, డోకిపర్రు సర్పంచ్ కొండిపోగు సామ్రాజ్యం, తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ జి.రాఘవరావు, పోలీస్ స్టేషన్లో సీఐ షేక్ నాగూర్ మేరా సాహెబ్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో డేవిడ్ ప్రభాకర్ జాతీయ జెండాను ఎగురవేశారు. స్వాతంత్ర్య దినోత్సవ ప్రాముఖ్యత గురించి మాట్లాడారు. ఎన్నారై ఇంజనీరింగ్ కాలేజిలో, పలు పాఠశాలల్లో జాతీయ జెండాను ఎగురవేసి విద్యార్థులకు స్వాతంత్ర్య దినోత్సవ ఉద్దేశాన్ని తెలిపారు. మండలంలోని అన్ని పార్టీల నాయకులు ఆయా వేడుకలలో పాల్గొన్నారు.

ఫిరంగిపురంలో...

ఫిరంగిపురం: మండలంలోని పలు గ్రామాల్లో స్వాతంత్ర్య దిన సంబరాలు నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ జె.ప్రసాదరావు, మండల పరిషత్ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఎగురవేసి జాతీయ గీతాలు ఆలపించారు. కార్యక్రమంలో ఎంపీపీ షేక్ షహేలానర్గీస్, జెడ్పీటీసీ సభ్యురాలు దాసరి కత్తిరేణమ్మ, ఎంపీడీవో పి.శివసుబ్రహ్మణ్యం సిబ్బంది పాల్గొన్నారు. స్థానిక పోలీసుస్టేషన్‌లో ఎస్ఐ సురేష్, నుదురుపాడు హెచ్ఈ పాఠశాలలో ఎంపీపీ జెండాలను ఎగురవేశారు. కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్ చెలికాని దినేష్, మాజీ చైర్మన్ షేక్ మస్తాన్‌వలి, హెచ్ఎం రత్నబాబు, వైస్ చైర్మన్ షేక్, కరిష్మా, ఏవీవీ లక్ష్మీ, జి. చౌదయ్యలు పాల్గొన్నారు. మండల కేంద్రంలోని సెయింట్ ఆన్స్ తెలుగు మీడియం పాఠశాలలో, సెయింట్ ఆన్స్ సెంటినరీ ఇంగ్లీషు మీడియం పాఠశాలలో జాతీయ జెండాను ఎగురవేశారు.



తాడికొండ ఎంపీడీవో కార్యాలయంలో...



తాడికొండ పోలీస్‌స్టేషన్‌లో...



చలపతి విద్యా సంస్థలో...



వీఐటీ-ఏపీ విశ్వవిద్యాలయంలో...



మేడికొండూరు తహసీల్దార్ కార్యాలయం వద్ద...



ఫిరంగిపురం ఎంపీడీవో కార్యాలయం వద్ద...



ఫిరంగిపురం పోలీసుస్టేషన్‌లో...